# పౌలు మరియు బర్నబాలు క్రొత్త విశ్వాసులను క్రొత్త సహవాసాలలోకి తెచ్చారు

**ప్రార్థన :** "ప్రియమైన తండ్రీ, మేం వెళ్ళి ఇతరులకు నీ కుమారుడైన యేసును గూర్చి చెప్పినప్పుడు నీవెంత సంతోషిస్తావో మా పిల్లలకు తెలపడానికి దయచేసి ఈ అధ్యయనాన్ని వాడుకొండి"

పిల్లల వయసులు మరియు అవసరతలకు తగిన కార్యక్రమాలనెన్నుకొండి.

1. పౌలు మరియు బర్నబాలను గూర్చి బోధించడానికి సిద్ధపడండి.

పౌలు మరియు బర్నబా క్రొత్త సంఘాలను ఎలా స్థాపించారో **అపొస్తలుల కార్యములు 14వ అధ్యాయం** చదివి తెలుసుకొండి.



**అపొ.కా.13:1–3** చదివి, పౌలు మరియు బర్నబాలను మరొక చోట సంఘస్థాపనకు పంపడానికి అంతియొకయలోని విశ్వాసులు ఏం చేశారో తెలుసుకొండి.

1. పౌలు మరియు బర్నబాలను సేవనిమిత్తం పంపించిన సంఘం ఏ నగరంలో ఉంది?
2. అంతియొకయలోని విశ్వాసులు ఏం చేయాలని పరిశుద్ధాత్ముడు చెప్పాడు?

*(జవాబులు :*

1. *అంతియొకయ నగరం ఇప్పుడది టర్కీలో ఉంది*
2. *దేని నిమిత్తమైతే దేవుడు పౌలు, బర్నబాలను పిలిచాడో ఆ పని నిమిత్తమై వారిని ప్రత్యేకపర్చమని పరిశుద్ధాత్ముడు విశ్వాసులకు చెప్పాడు. యేసును గూర్చి ఎన్నడూ వినని ప్రజల వద్దకు వారు సువార్తను తీసుకొని వెళ్ళాలని ఆయన కోరాడు).*

**అపొస్తలుల కార్యములు 14:8–23లో** లుస్త్రలో ఏం జరిగిందో తెలుసుకొండి.

1. ప్రజలందరు ఆశ్చర్యపడే విషయమేమి జరిగింది?
2. ప్రారంభంలో పౌలు మరియు బర్నబాలు ఎవరని ప్రజలు భావించారు?
3. తమను ప్రజలు పూజించకుండా పౌలు బర్నబాలు ఏ విధంగా నిరోధించారు?
4. ఇతర పట్టణాల నుండి వచ్చిన ప్రజలు ప్రేరేపించినప్పుడు జనసమూహం పౌలుకు ఏం చేసింది?
5. పౌలు మరియు బర్నబాలు ప్రజలకు యేసును గూర్చి బోధించడం ఆపేశారా?
6. అక్కడి విశ్వాసులకు నాయకులుండేలా పౌలు బర్నబాలు అక్కడి నుండి వెళ్ళేటప్పుడు ఏం చేశారు?

*(జవాబులు :*

*1. ఒక కుంటివాడు, దేవుడు తనను స్వస్థపరుస్తాడని నమ్మాడు గనుక దేవుడతన్ని స్వస్థపర్చడం పౌలు చూశాడు.*

*2. వారు బర్నబాను జియస్ అనే దేవత అనీ, పౌలును హెర్మెస్ అనే దేవత అనీ భావించారు.*

*3. తాము మానవులమనీ, సజీవుడైన దేవున్ని ఆరాధించే వారమనీ వారు చెప్పారు.*

*4. వారు పౌలును రాళ్ళతో కొట్టి, అతడు మరణించాడని అనుకొని బయటికీడ్చారు.*

*5. పౌలు మరియు బర్నబా ప్రజలకు యేసును గూర్చి బోధించడం కొనసాగించారు.*

*6. అపొస్తలులు తాము అక్కడి నుండి వెళ్ళే ముందు ప్రతి సహవాసంలోనూ పెద్దలను వారికి నాయకులుగా నియమించారు.)*

పౌలు మరియు బర్నబాలు లుస్త్రలో ఒక కుంటివాన్ని బాగుచేసిన సంఘటనను మరియు దాని తర్వాత జరిగిన విషయాలను ఒక టీచర్‌గానీ లేదా ఒక విద్యార్థిగానీ వివరించాలి. (అపొ.కా. 14:8–23)

పిల్లలను, ఈ కథ నుండి పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలడగండి.

అపొ.కా. 14:8–23లో పౌలు మరియు బర్నబాలు చేసిన వాటిని నాటికగా ప్రదర్శించండి. దానిని ఆరాధన సమయంలో పెద్దల ముందు ప్రదర్శించండి. మీరు కథలోని ముఖ్య భాగాలనుగానీ లేదా పూర్తికథనుగానీ ప్రదర్శించవచ్చు పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడాలి.

- పెద్ద పిల్లలు పౌలు, కుంటివాడు మరియు కథకుని పాత్రలు ధరించాలి.
- చిన్న పిల్లలు బర్నబా, మరియు జనసమూహంలోని వ్యక్తుల పాత్రలు ధరించాలి.

**కథకుడు :** 8 మరియు 9 వచనాలు చదవాలి.

**పౌలు మరియు బర్నబా :** కుంటివాని వద్దకు వెళ్తారు.

**పౌలు :** నీవు యేసు నామంలో స్వస్థత నొందుతున్నావు.

**కుంటివాడు :** లేచి నడుస్తూ, గెంతుతూ “నేను స్వస్థత నొందాను” అని అరుస్తాడు.

**జనసమూహం :** తలవంచి, “దేవతలే మా దగ్గరికి మనుషుల రూపంలో వచ్చారు!

“వీళ్ళు దేవతలే అతడు ద్యుపతి, ఇతడు హెర్మే.”

“వారికి బలులర్పించడానికి దూడను తెండి”.

**పౌలు :** 15వ వచనంలో పౌలు పలికిన మాటలు చెప్పాలి.

**కథకుడు :** 18 మరియు 19 వచనాలు చదవాలి.

**రాళ్ళు విసిరేవారు :** పౌలు బర్నబాల వైపు చూపిస్తూ కోపంగా– ఆ మనుషులు...

పౌలు, బర్నబాలు మిమ్మల్ని మోసం చేస్తున్నారు.

వారు అపవిత్రాత్మల శక్తిద్వారా మాయలు చేస్తున్నారు.

వారు మీ దేవాలయాన్ని మీ ఆచారాలను నాశనం చేస్తారు.

అంటూ పౌలు మీదికి రాళ్ళు విసిరినట్టు నటించాలి. పౌలు నేల మీద పడిపోవాలి.

**కథకుడు :** 20–23 వచనాలు చదవాలి. తర్వాత నాటిక ప్రదర్శనలో తోడ్పడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

ఒకవేళ పిల్లలు పెద్దల కొరకు నాటికను ప్రదర్శించినట్లయితే పైన ఇవ్వబడిన వాటి నుండి వారిని ప్రశ్నలు కూడ అడగవచ్చు.

మార్కు 4:1–20 నుండి విత్తనాలు నాటిన వ్యక్తిని గూర్చిన ఉపమానాన్ని అభినయింపజేయండి.

- ప్రతి బిడ్డకు ఒక బియ్యపు గింజను ఇవ్వండి లేదా వారందరూ చూసేలా ఒక గింజను పట్టుకోండి.

- ప్రజలు అంగీకరించిన కొద్దీ తన రాజ్యం ఎలా విస్తరిస్తుందో వివరించడానికి యేసు బియ్యపు గింజను ఎలా ఉపయోగించాడో వివరించండి. ఒకవేళ మనం విత్తనాన్ని మంచినేలలో నాటినట్టయితే అది ఎన్నో రెట్లు ఫలిస్తుందని ఆయన చెప్పాడు.
- మంచినేల మరియు చెడ్డనేల అంటే ఏమిటో వివరించండి.
- పౌలు మరియు బర్నబాలు లుస్త్రకు మరియు ఇతర పట్టణాలకు వెళ్ళినప్పుడు వారు దేవుని రాజ్యమనే విత్తనాన్ని నాటారని వివరించండి. క్రొత్త సంఘాలు మొలకెత్తాయి మరియు ఇతర ప్రాంతాలలో మరిన్ని విత్తనాలు నాటడానికి సేవకులను పంపించాయి.

**కవిత :** యెషయా 42:1, 4,6 మరియు 7 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున నలుగురు పిల్లలు కంఠతా చెప్పాలి.

**కంఠత వాక్యం :** అపొస్తలుల కార్యములు 1:8

**ప్రార్థన :** దేవా, పౌలు మరియు మర్నబాలవలె మేము కూడ విశ్వాసంతో నమ్మకంగా పనిచేయడానికి, ఇతరులకు సువార్తనందించడానికి సహాయంచేయి. అన్ని ప్రాంతాలలోని ప్రజలు యేసును తెలుసుకొని విశ్వవ్యాప్తమైన యేసు శరీరంలో భాగమగునట్లు సహాయం చేయండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net